మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

కావలెను

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

కరీంనగర్ జిల్లా : సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి. రామడుగు జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలలో స్టాఫ్ రిపోర్టర్లు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076



# మనం

## కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

శనివారం | 16 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 6


## వైద్య కళాశాల ప్రారంభం రాష్ట్ర చరిత్రలో

# సువర్ణాక్షరాలతో లిఖించదగ్గది



: మంత్రి గంగుల కమలాకర్

- వర్చువల్ గా ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రారంభించిన కెసిఆర్

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 15 (మనం న్యూస్)ః ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రారంభించుకున్న ఈరోజు తెలంగాణ రాష్ట్ర చరిత్రలో అద్భుతమైన దినంగా సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజు అని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ ప్రగతి భవన్ నుండి సిఎం కెసిఆర్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన

మిగతా 2లో..



## సీఎం కేసీఆర్ నిబద్ధతకు నిదర్శనం

# సిరిసిల్ల మెడికల్ కాలేజీ

### దేశానికే దిక్సూచిగా తెలంగాణ వైద్య, ఆరోగ్యం

### మంత్రి కె.తారక రామారావు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 15 (మనం న్యూస్): సిఎం కెసిఆర్ నిబద్ధతకు నిదర్శనమం సిరిసిల్ల వైద్య కళాశాల అని మంత్రి కెటిఆర్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో నూతనగా ఏర్పాటైన మెడికల్ కాలేజీని శుక్రవారం సిఎం కెసిఆర్ చేతులమీదుగా ప్రగతి భవన్ నుండి వర్చువల్ పద్దతిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీ ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి సిరిసిల్ల మెడికల్ కాలేజీ నుండి రాష్ట్ర మంత్రి కె.తారక రామారావు హాజరయ్యారు. అనంతరం సిఎం మెడికల్ కాలేజీలను ప్రారంభించి, ప్రసంగం ఇచ్చిన అనంతరం మంత్రి మెడికల్ కాలేజీల అధ్యాపకులు, వైద్య విద్యార్థులతో మాట్లాడారు. స్వరాష్ట్రం ఏర్పాటైన వెంటనే ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో ఏటా 10 వేల మంది విద్యార్థులు వైద్య, విద్య పూర్తి చేసుకుని డాక్టర్ లుగా బయటకు వస్తున్నారని చెప్పారు. దేశంలో 33 శాతం మంది వైద్య విద్యార్థులు ఒక్క తెలంగాణ రాష్ట్రం నుంచే వస్తున్నట్లు తెలిపారు. 1993లో బయాలజీ స్టూడెంట్ గా ఉన్నప్పుడు ఎంసెట్ రాస్తే 1600 ర్యాంకు వచ్చిందని, అయినా మెడిసిన్ సీట్ రాలేదన్నారు. తన అమ్మకు డాక్టర్ కావాలని, నాన్నకు ఐఏఎస్ కావాలని ఉండేదన్నారు. ఆ రెండూ కాకుండా ప్రజాప్రతినిధి అయ్యాయని చెప్పారు. ఇప్పుడు 10 వేల ర్యాంకు వచ్చినా తెలంగాణలో మెడికల్ సీటు వస్తుందన్నారు. ఈ ప్రాంతంలో 2009 సంవత్సరంలో డిగ్రీ కాలేజ్ పంచాయతీ ఏర్పాటు ఉండేది అన్నారు. సిరిసిల్లలో పెట్టాలని, వేములవాడలో పెట్టాలని డిమాండ్ వచ్చినప్పుడు ఈ రెండింటి మధ్యలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ వచ్చాక మెడికల్ కళాశాల, నర్సింగ్ కాలేజ్ ,జేఎన్టీయూ ,వ్యవసాయ కళాశాలతో పాటు ఆక్వా హబ్ ను కూడా ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. కొత్త మెడికల్ కాలేజీ లో చేరిన విద్యార్థులు 6 నెలలు ఏమైనా చిన్న ఇబ్బందులు ఉన్న సహకరించాలని చెప్పారు. విద్యార్థులకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. వైద్యులు ప్రజల ప్రాణాలు కాపాడే రక్షకులు అని కొనియాడారు. వైద్యం కోసం ఆసుపత్రులకు వచ్చే ప్రజలు

మిగతా 2లో..



## మానవ వ్యర్థాల శుద్ధీకరణ కేంద్ర ఏర్పాటుకు

# స్థల పరిశీలన

కలెక్టర్ బదావత్ సంతోష్

2లో

## వైద్య కళాశాల ప్రారంభం రాష్ట్ర చరిత్రలో

# సువర్ణాక్షరాలతో లిఖించదగ్గది




మొదటి పేజీ తరువాయి..

కార్యదర్శి శాంత కుమారి, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నత స్థాయి అధికారులతో కలిసి నూతనంగా నిర్మించిన 9 ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యా బోధన తరగతులను వర్చువల్ గా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, జిల్లా కలెక్టర్ గోపి, జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్ ప్రభుత్వ వైద్య కళాశాల నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వైద్య విద్య చరిత్రలో ఈరోజు అద్భుతమైన రోజని చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన ఘట్టంగా నేటి ప్రారంభోత్సవాన్ని మంత్రి అభివర్ణించారు. గతంలో వైద్య విద్య కోసం చైనా, ఉక్రెయిన్, ఫిల్లిప్పిన్స్ తదితర దేశాలకు వెళ్లి చదివేవారని, గతంలో 5 వైద్య కళాశాలలు ఉంటే, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా ఎంబిబిఎస్, పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్లు గణనీయంగా పెరిగాయని తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి 2850 ఎంబీబీఎస్ సీట్లు ఉంటే ప్రస్తుతం4490 సీట్లకు పెరిగాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రస్తుత సంవత్సరం 9 వైద్య కళాశాలలు ప్రారంభించుకున్నాం , వచ్చే విద్యా సంవత్సరం 8 వైద్య కళాశాలల ఏర్పాటుకు సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. వైద్యరంగం పటిష్ట పరిచేందుకు వైద్యులతో పాటు సమాంతరంగా నర్సులు ల్యాబ్ టెక్నీషియన్ మెడికల్ సిబ్బంది సైతం కీలకమని పేర్కొన్నారు. దేశానికి వైద్యం అందించే స్థాయికి తెలంగాణ ఎదిగిందని మంత్రి అన్నారు. వైద్య విద్యార్థులు బాగా చదవాలని, పైన ఇబ్బందులు ఉంటే వెంటనే అధికార దృష్టికి తేవాలని మంత్రి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తుందన్నారు. అంతకుముందు రేకుర్తి బ్రిడ్జి వద్ద మంత్రి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ రేకుర్తి బ్రిడ్జి నుండి ప్రభుత్వ వైద్య కళాశాల వరకు వేలాదిమంది వైద్య, జూనియర్ కళాశాల విద్యార్థులు, ఎన్సిసి క్యాడెట్స్, ఆర్మీ, స్వయం సహాయక సంఘ బృందాలతో భారీ ర్యాలీ వెళ్ళింది. అనంతరం వైద్య కళాశాలలో విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్, నగర మేయర్ వై.సునీల్ రావు, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, పౌరసరఫరాల శాఖ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, వొడితల సతీష్‌బాబు, జిల్లా కలెక్టర్ డాక్టర్.బి గోపి, సిపి సుబ్బారాయుడు, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి, సుడా చైర్మెన్ జివి.రామకృష్ణ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ రెడ్డవేణి మధు, కార్పొరేటర్లు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ నిబద్ధతకు నిదర్శనం

# సిరిసిల్ల మెడికల్ కాలేజి



మొదటి పేజీ తరువాయి..

దేవుళ్ళతో పాటు వైద్యులను కూడా మొక్కుతారన్నారు. అంతటి పవిత్రమైన వృత్తి వైద్యులదన్నారు. వైద్య వృత్తిలో రాణిస్తూ తెలంగాణకు దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి , సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, రాష్ట్ర పవర్ లూం, టెక్స్ టైల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ గూడూరి ప్రవీణ్, టేస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్, రైతు బంధు సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ-చక్రపాణి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పి అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ లు ఎన్ ఖీమ్యా నాయక్, గౌతమ్ రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## మానవ వ్యర్థాల శుద్ధీకరణ

## కేంద్ర ఏర్పాటుకు స్థల పరిశీలన

మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 15 (మనం న్యూస్):పట్టణంలో మానవ వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు జిల్లా కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్, దొరగారిపల్లె ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను పరిశీలించినట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ బి. రాహుల్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, మండల తహసీల్దార్ భోజన్నతో కలిసి మానవ వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మంచిర్యాల మున్సిపల్ పరధిలో మానవ వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రం ఏర్పాటు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చిన్నపిల్లలు, వయోవృద్ధుల ఉల్లాసం కొరకు మున్సిపాలిటీలలో పార్కుల ఏర్పాటులో భాగంగా మంచిర్యాల మున్సిపాలిటీలోని రాముని చెరువు, రామ్నగర్ ప్రాంతాలలో చేపట్టిన పార్కుల అభివృద్ధి పనులను పరిశీలించారు. పనుల నిర్వహణపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పట్టణంలో 50కోట్ల అభివృద్ధి ఏదీ...!?

### పాలాభిషేకాలు తప్పా..అభివృద్ధి మాత్రం శూన్యం

### బీఎస్పీ పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జి దాసరి ఉష ధ్వజం






పెద్దపల్లి,సెప్టెంబర్ 15(మనం ప్రతినిధి): పట్టణ అభివృద్ధి కోసం రూ.50కోట్లు, 25కోట్లు అని గొప్పలు చెప్పుకుంటూ పాలాభిషేకాలు చేయించుకుంటున్నారే తప్పా అభివృద్ధి మాత్రం శూన్యమని బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జీ దాసరి ఉష ధ్వజమెత్తారు. శుక్రవారం మన ఊరు, మన ఉష కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని 8వ వార్డు విద్యానగర్‌లో 39వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడపకు హాజరై ఎనుగు గుర్తును పరిచ యం చేస్తూ, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల దోపిడిని ఎండగట్టారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ బీఎస్పీ అధికారంలోకి రాగానే అందించే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఏవిధంగానైతే కేసీఆర్ కుటుంబపాలన నడుస్తుందో పెద్దపల్లిలోకూడా ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి ఇక్కడ కూడా కుటుంబపాలన కొనసాగుతుందని ఆరోపించారు. పెద్దపల్లిలో 36వార్డుల నుండి మున్సిపల్ చైర్మన్ గా ఒక్కరూ కూడా లేరా అని ప్రశ్నించారు. పట్టణంలో అభివృద్ధి శూన్యమని, డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు అనేక వ్యాధులకు, రోగాల పాలవుతుంటే కనీసం ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్‌లకు కనీసం చలనం లేదని మండిపడ్డారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఇంటింటి ప్రచారంలో కనీసం ఇకనైనా ప్రజల గోసలు విని వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు నర్ల గోపాల్‌యాదవ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్, అసెంబ్లీ కోశాధికారి ఎండి రియాజ్, నియోజకవర్గ మహిళా, పట్టణాధ్యక్షులు రమిల్ల శారద, మాచర్ల బబ్లు, ఎండి అజీమ్, రాజన్న,బీవిప్‌టీం సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

## టిబిఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాగిరి రాజేష్



మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 15 (మనం న్యూస్):జిల్లాలో అనుమతులు లేకుండా కొనసాగుతోన్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని టిబిఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జాగిరి రాజేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా విద్యాధికారిని కలిసి జిల్లాలో అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం రాజేష్ మాట్లాడుతూ నస్పూర్ మండలంలోని అనుమతులు లేని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలల పైన ఐసిఎస్‌సి, బోర్డ్ ఆఫ్ ఢిల్లీ అనే పేరుతో అడ్మిషన్లు తీసుకొని తల్లిదండ్రులను మోసం చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న సెయింట్ మేరీస్ ప్లే స్కూల్ పైన చర్యలు తీసుకోవాలన్నారు. మంచిర్యాలలోని తిలక్ నగర్ సమీపంలో గల నెక్స్ట్ జనరేషన్ స్కూల్ 60 ఫీట్ల రోడ్డుకు ఆనుకుని ఉండి స్కూలుకు ఎలాంటి సెట్ బాక్ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అగ్నిమాపక అనుమతులు లేకుండా రోడ్డు పక్కనే పాఠశాల నిర్వహిస్తున్నారన్నారు. కనీసం పాఠశాల విద్యార్థులు ఆడుకోవడానికి ఆట స్థలం కూడా లేకున్నా, చీకటి గదిలో విద్యాబోధనలు చెబుతూ కనీస వసతులు లేకుండా నడిపిస్తున్నారని ఆయన అన్నారు. వీటిపై పాఠశాల యాజమాన్యాలను ప్రశ్నించగా తమకు అన్ని పర్మిషన్లు ఉన్నాయని మాకు విద్యాశాఖ అధికారులు అండగా ఉన్నారని అన్ని అనుమతులు ఇవ్వకుండా పాఠశాలను నడుపుతామని చెప్పడం విద్యాశాఖ అధికారుల పనితీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రం వ్యక్తం చేస్తారని అన్నారు. ఎలాంటి అగ్నిమాపక అనుమతులు లేకుండా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారనీ అదేవిధంగా పద్మశాలి కాలనీలోని ఎస్సార్ డీజే స్కూల్ ఒక అడుగు ముందుకేస్తూ కొత్త రకం వ్యాపారానికి తిరలేపుతూ, ఆన్లైన్లో స్కూల్ యూనిఫామ్ లు అప్లై చేసుకోవాలని చెప్పి విద్యార్థులకు ఒక యాప్ క్రియేట్ చేసి విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేస్తూ స్కూల్ యూనిఫార్మ్‌లు టీ షర్టు, స్టేషనరీ అమ్ముకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులను నుండి ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారనీ ఆరోపించారు కావున ఇలాంటి పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని అనుమతి లేని పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని వారు కోరారు సెయింట్ మేరీస్ ప్లే స్కూల్, నెక్స్ట్ జనరేషన్ ప్లే స్కూల్ ఎస్సార్ డీజే హై స్కూల్స్ పైన తగిన చర్యలు తీసుకొని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని జిల్లా విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ పాఠశాలల పైన తగిన చర్యలు తీసుకోని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నష్ట పరిహార చెక్కుల పంపిణీ




సిర్పూర్(టి), సెప్టెంబర్ 15 (మనం న్యూస్): సిర్పూర్(టి) రేంజ్ పరిధిలోని మాకిడి సెక్షన్ చీలపల్లి బీట్ పరిధిలో ఇటీవల పులి దాడిలో చనిపోయిన పశువులకు అటవీ శాఖ ఆధ్వర్యంలో వాటి యాజమానులకు శుక్రవారం చీలపల్లి సర్పంచ్ యాదగిరి బ్రహ్మయ్య, అటవీ శాఖ అధికారులు నష్ట పరిహారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా గుర్నులే గణపతికి 25వేలు, ఎలుకుచి వెంకటేష్‌కు 18వేలు, ముల్కల శ్రీనివాసుకు 15 వేల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశువుల కాపరులు దట్టమైన అటవీ ప్రాంతానికి వెళ్లరాదని, అటవీ ప్రాంత పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీట్ అధికారి షేక్ షాహిద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిఎస్పీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జిగా సంజయ్ కుమార్



శంకరపట్నం, సెప్టెంబర్ 15 (మనం న్యూస్): శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన జక్కని సంజయ్ కుమార్ ను బిఎస్పీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జిగా నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జక్కని సంజయ్ కుమార్ గతంలో తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా పని చేసి, 7 సంవత్సరాలుగా బీసీ ఉద్యమకారుడిగా, రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తున్నారు. బీఎస్పీలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, రాష్ట్ర కార్యదర్శిగా, అధికార ప్రతినిధిగా పని చేస్తున్నారు. పార్టీ ఉత్తర తెలంగాణ ఇంఛార్జిగా, మునుగోడు ఎన్నికల సమయంలో పార్టీ ఎన్నికల స్టార్ కంపెనార్ గా పని చేశారు. రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ పోటీ చేస్తోన్న సిర్పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల ఇంచార్జిగా పని చేస్తున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్లకు ఘన సన్మానం



మెట్ పల్లి, సెప్టెంబర్ 15 (మనం న్యూస్): లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంజనీర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్ పల్లి పట్టణ సీనియర్ ఇంజనీర్లు, మున్సిపల్ ఏఈ అరుణ్ కుమార్, మిషన్ భగీరథ డిఈ అరుణ్, పట్టణ ఇంజనీర్లు కోటగిరి శశి కుమార్, యంశాని సుమన్, బుర్రోళ్ళ రాజశేఖర్‌లను లయన్స్ క్లబ్ అధ్యక్షులు దొంతుల ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి ముత్యాల ఆనంద్ రెడ్డి, క్యాషియర్ ఇల్లెందుల శ్రీధర్, మహాజన్ శివ కుమార్, చర్లపల్లి రాజేశ్వర్గౌడ్, కోటగిరి తిరుమల చారి, బొమ్మెలశంకర్, భాస నర్సింగారావు , మ్యాన ప్రసాద్ పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం కోసమే రక్త పరీక్షలు

### ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా




లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్ ) : విద్యార్థుల ఆరోగ్యం కోసమే రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో జంతు శాస్త్ర విభాగం రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో స్నేహ ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు రక్తంలో ఇన్ఫెక్షన్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రక్తంలోని ఇన్ఫెక్షన్ గురించి తెలుసుకోవడం వలన రోగాలను తెలుసుకో వచ్చున్నారు .రక్త దానం చేయడంతో కూడా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చున్నారు.ఒక చుక్క రక్తంతో ఎన్నో రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకోవచ్చు న్నారు.జంతు శాస్త్ర విభాగాధిపతి, ఆర్ఆర్‌సీ సమన్వయకర్త డాక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు రక్త గ్రూప్‌లు తెలుసుకోవడం, ఇన్ఫెక్షన్ ల వలన కలిగే అనర్థాలను తెలియజేయడానికే ఈ శిభిరం ఏర్పాటు చేశామన్నారు. ప్రతి విద్యార్థి రక్తం యొక్క ప్రాముఖ్యతను గుర్తించాలన్నారు. అనంతరం సుమారు 150 మంది విద్యార్థులు రక్త పరీక్షలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అరుణ కుమారి, బోనగిరి కుమార్, కవిత, రాజా కుమార్,స్నేహ ఫౌండేషన్ నిర్వాహకులు లత, కళ్యాణ్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలి

### బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ జగన్ రెడ్డి



తిమ్మాపూర్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్):తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మానకొండూర్ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి డిమాండ్ చేసారు. సెప్టెంబర్ 17 రోజున తెలంగాణ విమోచన దినోత్సవంపై బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారిక ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండలంలోని మహాత్మానగర్ నుండి అల్గునూర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. సుమారు 100 బైక్ లతో బీజేపీ కార్యకర్తలు ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దరువు ఎల్లన్న, గడ్డం నాగరాజు, సొల్లు అజయ్ వర్మ, జిల్లా ఉపాధ్య క్షులు సాయిని మల్లేషం, మాడ వెంకట్ రెడ్డి, అధికార ప్రతినిధి అలివేలి సమ్మిరెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర, కొత్త శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి రంగు భాస్కరచారి, మండలాల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, నగునూరి శంకర్, రాపాక ప్రవీణ్ తో పాటుగా కార్యకర్తలు, పాల్గొన్నారు.

## గిరిజన విద్యాలయాల్లో మెరుగైన విద్యనందించాలి

### ఐటిడిఎ పివో చాహత్ బాజ్‌పాయ్



కొమురంభీం ఆసిఫాబాద్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్): గిరిజన విద్యాలయాల్లో మెరుగైన విద్యా బోధన అందించాలని ఐటిడిఎ పిఓ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. శుక్రవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా గిరిజన రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసారు. ముందుగా స్టోర్ రూమ్ లో సరుకుల నిల్వలు, రికార్డులను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజన వివరాలను సిబ్బందిని, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాజరు, ఉత్తీర్ణత శాతం, విద్యా అందిస్తున్న వసతులను ఆమె ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీవో మాట్లాడుతూ గిరిజన విద్య సంస్థల్లో మెరుగైన విద్యా బోధన అందించాలని సూచించారు. ఉత్తీర్ణత శాతం పెంచేలా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు ఐటీడీఏ ద్వారా ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాఠశాలలు, వసతి గృహాల ప్రాంగణాల పరిసరాలను ప్రతి రోజు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం ఆసిఫాబాద్ హెచ్.ఎన్.టి.సి గ్రౌండ్, జిసిసి గోదాం, కాగజ్ నగర్ ఈఎంఆర్సీ ను సందర్శించి అధికారులకు పిఓ పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమాలలో ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయభేరి సభకు తరలిరండి

### నాలుగున్నరేళ్ళ తరువాత బండికి కరీంనగర్ ప్రజలు గుర్తుకొచ్చారా..?

### - గంగులతో ఒప్పందం లేకపోతే ఇన్ని రోజులు నోరెందుకు మెదపలేదు..?

### : నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి

కరీంనగర్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్)ః ఆదివారం సాయంత్రం తుక్కుగూడలో నిర్వహించనున్న విజయభేరి సభకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకే వేదికపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లిఖార్జునఖర్గేతో పాటు కాంగ్రెస్ అగ్ర నాయకత్వమంతా పాల్గొనే విజయభేరి సభకు కరీంనగర్ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొనడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదే సభలో ప్రకటించే అయిదు గ్యారంటీ హామీలను సిడబ్ల్యుసి ప్రతినిధి సమక్షంలో సోమవారం అన్ని నియోజకవర్గాల్లో కార్డులు పంపిణీ చేస్తారన్నారు. కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్‌కు నాలుగున్నరేళ్ల తరువాత నియోజకవర్గ ప్రజలు గుర్తుకు వచ్చారా..? అని ప్రశ్నించారు. ఇన్ని రోజులు గంగుల కమలాకర్ అవినీతి పాలనపై ఎందుకు నోరుమెదపలేదని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. గంగులతో లోపాయికారి ఒప్పందం ఉంది కాబట్టే స్మార్ట్ సిటీ పనులు అస్తవ్యస్తంగా జరిగినా, కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కుంగినా, కూడళ్ళ సుందరీకరణలో



అవినీతి జరిగినా, అన్ని అభివృద్ధి పనులలో అవినీతి రాజ్యమేలినా ఏఒక్క రోజు మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. ఎంపి గా గెలిపించిన ప్రజలను గాలికి వదిలేసి ఏ ముఖం పెట్టుకొని కరీంనగర్ అసెంబ్లీ కి పోటీ చేస్తానంటున్నారని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సయ్యద్ అఖిల్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దన్న సింగ్, లయాక్, షబానా మహమ్మద్, నెల్లి నరేష్, ముల్కల కవిత, ఊరడి లత, అన్నే జ్యోతి,పొరండ్ల రమేష్, జీడి రమేష్, మెతుకు కాంతయ్య, సలిమొద్దిన్, సుంకరి గణపతి, పెద్దిగారి తిరుపతి, అశ్రఫ్, వంగళ విద్యా సాగర్, రాజ్ కుమార్, సర్వర్, అజ్మత్, కూన దామోదర్, షేక్ శేహెన్ష, మహమ్మద్ భారీ, తమ్మడి ఎజ్రా, కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లయ్య కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

### ఉద్యమకారులను విస్మరించడం న్యాయం కాదు

### ఆలిండియా పార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోజిరెడ్డి



కరీంనగర్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్)ఃఆత్మహత్య చేసుకుని అసువులు బాసిన తెలంగాణ ఉద్యమకారులు కుక్క మల్లన్న కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆలిండియా పార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి డిమాండ్ చేశారు. మల్లన్న ఆత్మహత్య చేసుకుని మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని పరామర్శించిన జోజిరెడ్డి శుక్రవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ అసెంబ్లీ పరిధిలోని దుబ్బపల్లే గ్రామానికి చెందిన కుక్క మల్లయ్య 20 సంవత్సరాలుగా హోంగార్డుగా పని చేస్తూ, ప్రత్యేక తెలంగాణ పోరాటంలో భాగంగా ఉద్యమం చేసినందుకు అప్పటి ప్రభుత్వాలు సస్పెండ్ చేశాయన్నారు. కానీ తెలంగాణ వచ్చినా కూడా ఉద్యమకారుడు మల్లన్నకు తిరిగి ఉద్యోగం ఇప్పించలేని అసమర్థ ప్రభుత్వం కేసీఆర్‌దని మండిపడ్డారు. ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందక, ఆర్థిక ఇబ్బందులతో మనోవేదనకు గురై సెప్టెంబర్ 5న పాయిజన్ తీసుకొని, ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి సెప్టెంబర్ 14న ఆయన కన్నుమూశారని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లయ్య కుటుంబానికి తక్షణం దళిత బంధు, కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం, 50 లక్షల ఎక్స్‌గ్రేషియా తక్షణమే విడుదల చేయాలని జోజిరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పోరాటం చేసిన వీరాతివీరులను అందరినీ కాపాడాల్సిన బాధ్యత ఈ తెలంగాణ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా పార్వర్డ్ బ్లాక్ చొప్పదండి నియోజకవర్గ నాయకులు ముత్యాల విజయ్ కుమార్, పెద్దెల్లి శేఖర్ పాల్గొన్నారు.



## విజయభేరి సభను విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామారావు

ఇల్లందకుంట, సెప్టెంబర్ 15 (మనం న్యూస్)ః కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 17న హైదరాబాదు తుక్కుగూడలో నిర్వహించనున్న విజయ బేరి సభను విజయవంతం చేయాలని ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంగిలే రామారావు పిలుపునిచ్చారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో పిసిసి సభ్యులు భగవాన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఫిషర్మెన్ సెల్ చైర్మన్ మల్లేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగురి సదయ్యలతో కలిసి ఆయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ విజయభేరి సభలో పాల్గొననున్న సోనియా గాంధీ ఐదు హామీలను ప్రకటించనున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా వచ్చే ఎన్నికల్లో బల్మూర్ వెంకట్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. అనంతరం రామారావుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానం చేసి స్వీట్స్ పంపిణీ చేశారు.

# పేదల కోసం ప్రాణాలర్పించిన కమ్యూనిస్టు యోధుల ఆశయాలను కొనసాగిద్దాం

### అమరుల త్యాగాల స్ఫూర్తితో

### ఎర్ర జెండా నీడన ప్రజా ఉద్యమాలు నిర్మిద్దాం

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

చిగురుమామిడి, సెప్టెంబర్ 15 (మనం న్యూస్)ః పేద ప్రజల కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన కమ్యూనిస్టు యోధుల బాటలో పయనించాలని, అమరవీరుల స్ఫూర్తితో ఎర్రజెండా నీడన ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని ఇందుర్తి, ఒగులాపూర్, గాగిరెడ్డిపల్లి, గునుకులపల్లి, రేకొండ, బొమ్మనపల్లి, చిగురుమామిడి



గ్రామాల్లోని అమరుల స్మారక స్థూపాల వద్ద సిపిఐ పతాకాలను ఎగిరేసి, అమరులకు నివాళ్లర్పించారు. ఇందుర్తి-ఓగులాపూర్ గ్రామాల మధ్యనున్న ముస్కు రాజిరెడ్డి స్మారక స్తూపం వద్ద ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని చాడ వెంకటరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్మించి, భూస్వాములు,దొరలకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటాలు నిర్వహించి దుండగుల చేతిలో హత్యకు గురైన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, పేద,బడుగు బలహీన వర్గాలను పట్టిపీడిస్తున్న భూస్వాములు, దొరలు, దేశ్ ముఖ్ ల ఆగడాలను ఎండగట్టేందుకు నాడు సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సాగిందని గుర్తు చేశారు. ప్రధానంగా హుస్నాబాద్ పాత తాలూకా పరిధిలోని అనేక గ్రామాల్లో రంగారెడ్డి భూస్వామికి వ్యతిరేకంగా ముస్కు రాజిరెడ్డి, గునుకుల జనార్ధన్ రెడ్డి, కూన ముత్తయ్య, గునుకుల రాంరెడ్డి, అందె మైసయ్య, ముస్కు వీరారెడ్డి లాంటి ఎందరో అమరవీరులు పోరాడి దొంగ అప్పు పత్రాలను తగలబెట్టి, పేదల భూములు వారికి దక్కేంత వరకు వీరోచితంగా పోరాడారన్నారు. ఆ పోరాట సమయంలో అనేక మంది వర్గ శత్రువులు వారిని హతమార్చాలని చూసి ముస్కు రాజిరెడ్డి, గునుకుల జనార్ధన్ రెడ్డి, కూన ముత్యయ్య లను హత్య చేశారని, అయినప్పటికీ మొక్కవోని ధైర్యంతో ఇందుర్తి ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ కంచుకోటగా నిలుస్తుందన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం యువతరం ముందుకు సాగాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పేదల కోసం నిరంతరం పనిచేసేదే కమ్యూనిస్టు పార్టీ అన్నారు. సిపిఐ అనేక భూ పోరాటాలు నిర్వహించి పేదలకు భూములు పంచిన చరిత్ర కలిగిందని, ముఖ్యంగా అనేకమంది త్యాగధనుల పోరాటంతో ఎంతోమందికి భూములు పంచిన పోరాటపటిమగల నాయకత్వం ఇందుర్తి ప్రాంతంలో ఉండేదన్నారు.




అలాంటి నాయకత్వాన్ని హతమార్చడానికి ఎన్ని కుట్రలు చేసినా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగి నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహించి ఎంతో మందికి ఆదర్శ ప్రాయమైన త్యాగధనులు ఈ ప్రాంతంలో ఉన్నారన్నారు. వారి అడుగుజాడల్లో నడవాల్సిన బాధ్యత భవిష్యత్ కమ్యూనిస్టు కార్యకర్తలపై ఉందని వెంకటస్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే స్వామి, బోయిని అశోక్, గూడెం లక్ష్మి, చిగురుమామిడి మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, సహాయ కార్యదర్శి అందె చిన్నస్వామి,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బోయిని పటేల్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడ శ్రీధర్ రెడ్డి, బూడిద సదాశివ, ఇల్లందుల చిన్న రాజయ్య,ముద్రకోల రాజయ్య, రైతు సంఘం మండల కన్వీనర్ కాంతాల శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి ఎం డి ఉస్మాన్ పాషా, నాయకులు ,కూన భాస్కర్,ఉప్పుల రాంరెడ్డి, ముస్కు శ్రీనివాస్ రెడ్డి, అంజారెడ్డి, మాధవరెడ్డి,బోయిని మొండయ్య, బందెల శ్రీనివాస్, లింగమూర్తి, చారి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం



చిగురుమామిడి, సెప్టెంబర్ 15 (మనం న్యూస్): యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గట్టు ప్రశాంత్ అధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గడపగడపకు వెళ్లి, కాంగ్రెస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. దేశంతో పాటు రాష్ట్రంలో సురక్షిత పాలన, అన్ని వర్గాల ప్రజలకు సమాన సంక్షేమ ఫలాలు అందాలంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపాలని విజ్ఞప్తి చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు అందరూ కృషి చేయాలని ప్రశాంత్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోచిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గట్టు ప్రశాంత్,మండల మీడియా కో ఆర్డినేటర్ బోయిని వేణు, యువజన కాంగ్రెస్ నాయకులు అరవింద్,రాజు, రాము, రఫిక్,రిషి, తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పందపత్రాన్ని ఆవిష్కరించిన కెటిఆర్



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 15 (మనం న్యూస్): గ్రామీణ ప్రాంత కిశోర బాలికల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించడానికి టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, మహిళా శిశు సంక్షేమ శాఖల మధ్య జరిగిన ఒప్పందం పత్రాన్ని శుక్రవారం మంత్రి కెటిఆర్ సిరిసిల్లలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఫ్యాకల్టీ ఆఫ్ టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, ప్రాజెక్టు డైరెక్టర్, డాక్టర్ జోసఫీ అంతోని, ప్రాజెక్టు కోఆర్డినేటర్ గ్రేస్ వర్షిత, జిల్లా సంక్షేమ అధికారి పి.లక్ష్మీరాజం, జెండర్ అండ్ ఈక్విటీ కో-ఆర్డినేటర్ పద్మజ పాల్గొన్నారు.

## విజయభేరి సభ పోస్టర్ ఆవిష్కరణ



కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్): ఈ నెల 17న సోనియా గాంధీ ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన విజయభేరి సభను విజయవంతం చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగులపాటి రమ్యారావు ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికను పార్టీ సేవాదళ్ జిల్లా చైర్మన్, ఉత్తర తెలంగాణ ఇంఛార్జి ముస్తాక్ అహ్మద్ చేతుల మీదుగా శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమ్యారావు మాట్లాడుతూ తెలంగాణ ప్రదాత సోనియమ్మ ముఖ్య అతిథిగా పాల్గొననున్న విజయభేరి సభను విజయవంతం చేయాలని ప్రజలను, కార్యకర్తలను కోరారు. ఈ సభ విజయవంతం ద్వారా రాష్ట్రంలో రాబోయేది సోనియమ్మ కలలు కంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి గుండెల్లో గుబులు పుట్టేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుర్రం వాసు, రాష్ట్ర నాయకులు పొన్నం మధు, నాయకులు నాగరాజు, వెంకట రమణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ ముట్టడి వాల్ పోస్టర్ ఆవిష్కరణ

రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్): సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 20న చేపట్టనున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమ వాల్ పోస్టర్‌ను శుక్రవారం మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నవీన్, నాయకులు బానోత్ శంకర్, గడ్డం రమేష్, ఇర్ల కుమార్, దరవత్ క్రాంతి, కొయ్యడ వెంకటీ, రాజశేఖర్, విష్ణు, నాగరాజు, ఎల్లయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్యకు నివాళుర్పించిన గీకురు రవీందర్



చిగురుమామిడి, సెప్టెంబర్ 15 (మనం న్యూస్): చిగురుమామిడి మండలం కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యులు బొలుమల్ల శారద భర్త బొలుమల్ల మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా స్థానిక జడ్పీటీసీ గీకురు రవీందర్ శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని పార్థివ దేహంపై పుష్పగుచ్ఛ ముంచి నివాళుర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్‌లు ప్రభుదాస్, సోయన్ రాజ, సంతోష్, విజయ్ కుమార్, విశ్వాస్, సురేష్, పవన్ పాల్, ఆశీర్వాద్, మాల సంఘం అధ్యక్షుడు బొలుమల్ల రవీందర్, ఉపాధ్యక్షుడు నాగెల్లి అంజయ్య, కొప్పుల ప్రసాద్, బొలుమల్ల సదానందం, రాగుల ధర్మేందర్, బొలుమల్ల రాజమౌళి, నాగెల్లి పరుశురాములు, రాకం శ్రీనివాస్, బొలుమల్ల ఆంజనేయులు, బొలుమల్ల శ్రీధర్, రాకం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే అధిక వైద్య కళాశాలలున్న రాష్ట్రం తెలంగాణ

### కార్మిక, ఉపాధి శాఖమంత్రి మల్లారెడ్డి

కొమురంభీం ఆసిఫాబాద్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్): దేశంలోని అధిక వైద్య కళాశాలలున్న రాష్ట్రం తెలంగాణ అని రాష్ట్ర కార్మిక, ఉపాధి, ఫ్యాక్టరీలు, నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి చామాకుర మల్లారెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుచే తొమ్మిది వైద్య కళాశాలలు వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించే కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అంకుసాపూర్ గ్రామంలో నిర్మించిన వైద్య కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్ శాసనసభ్యులు ఆత్రం సక్కు, వైద్య కళాశాల మున్సిపల్ నాగార్జున చారిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలలో సైతం ప్రజలు ఎలాంటి ఆరోగ్య సమస్యలతో బాధపడకుండా పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో వైద్య కళాశాల ప్రారంభించడం సంతోషంగా ఉందని, యువత ఈ వైద్య కళాశాలను సద్వినియోగం చేసుకొని వైద్యులుగా ప్రజలకు సేవలు అందించేందుకు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ యాదవ రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణా, జెడ్‌పిటిసి సభ్యులు అరిగెల నాగేశ్వరరావు, ఎంపిపి మల్లికార్జున్, ఎంపిటిసి సభ్యులు తిరు మల, అంకుసాపూర్ సర్పంచ్ బానోత్ పార్వతి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్యాధికారి సుమన్‌రావుకు పరాభవం

### వైద్య కళాశాల ప్రారంభోత్సవానికి రాకుండా అడ్డుకున్న ప్రిన్సిపాల్



సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన మెడికల్ కళాశాల ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లా వైద్యాధికారి సుమన్‌రావుకు ఘోర అవమానం జరిగింది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో కృతజ్ఞత ర్యాలీ, సభ జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు జిల్లా వైద్యాధికారితో పాటు 200మంది వైద్య సిబ్బంది కళాశాలకు వెళ్లారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది జిల్లా వైద్యాధికారిని అడ్డుకొని లోనికి రానివ్వలేదు. దీంతో అసహనానికి గురైన సుమన్‌రావు అక్కడినుండి వెళ్లిపోయారు. మంత్రి కేటీఆర్ ఎప్పుడు జిల్లాలో పర్యటించిన సామాన్య ప్రజలు కలవడం కష్టతరంగా ఉంటున్న ఘటనలు చోటుచేసుకుంటుండగా, జిల్లా వైద్యాధికారికి కూడా ప్రారంభోత్సవ వేడుకల్లో ప్రవేశం దొరకకపోవడం చర్చనీయాంశంగా మారింది.

## ఘనంగా ఇంజనీర్స్ డే




కరీంనగర్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్): నగరంలో కరీంనగర్ కన్సల్టెంట్ సివిల్ ఇంజనీర్స్ అండ్ ఆర్కిటెక్ వెల్ఫేర్ అసోసియేషన్, అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంజనీర్లు సమాజానికి ఉపయోగపడే గొప్ప మేధావులన్నారు. నిరంతరం సమాజ సేవ కోసం వారు ప్రయత్నం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కన్సల్టింగ్ ఇంజనీర్స్ అండ్ ఆర్కిటెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఈగల రాజేందర్, ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్, కార్యదర్శి గడ్డం హరికిషన్, కోశాధికారి రంజిత్ కుమార్, ఇంజనీర్లు నల్ల లక్ష్మణ్, మర్రి రాజేందర్, జివి.కిషన్, బి.రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భరోసా ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ



కరీంనగర్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్)ః కాలుష్య భూతాన్ని తరమి కొట్టేలా, పర్యావరణాన్ని పరిరక్షించే దిశగా కృషి చేస్తోంది భరోసా స్వచ్ఛంద సంస్థ. ప్రతీ ఏటా ప్రకృతి సిద్దంగా దొరికే రేగటి మట్టితో వినాయకుని ప్రతిమలు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు సంస్థ నిర్వాహకులు. ఈ యేడు కాంగ్రెస్ సీనియర్ నేత కొత్త జయపాల్ రెడ్డి సౌజన్యంతో మట్టి వినాయకులను తయారు చేయించి పండుగ మూడు రోజుల ముందుగానే పంపిణీ చేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటున్నారు భరోసా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు నాగరాజు. తాజాగా కరీంనగర్ టవర్ సర్కిల్లో మట్టి గణపతి ప్రతిమలు, పూజ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నేత, మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి హాజరై ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు కొత్త జయపాల్ రెడ్డి. భరోసా స్వచ్ఛంద సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న నాగరాజును ఆయన అభినందించారు. ఆరేళ్లుగా కాలుష్య నివారణకు మట్టి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తూ పర్యవరణ పరిరక్షనకు కృషి చేస్తున్నారని కొనియాడారు. నాగరాజును స్ఫూర్తిగా తీసుకుని మట్టి ప్రతిమలు ఎక్కువగా పంపిణీ చేసి కాలుష్యాన్ని నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అక్కెనపల్లి నాగరాజు, మల్యాల వేణుగోపాల్, పాత శ్రీనివాస్, వెన్నం రజితరెడ్డి, గంప అనిల్, జంజిరాల వేణుగోపాల్, కొమురవెల్లి సతీష్, వెంకన్న, వసంతరావు, నటరాజ్, నల్ల శ్రీనివాస్ రెడ్డి, గౌతం, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అధ్వర్యంలో ఇంజనీర్స్ డే



రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్):రామకృష్ణాపూర్ లయన్స్ క్లబ్ అధ్వర్యంలో జాతీయ ఇంజనీర్స్ డే సందర్భంగా క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న అచ్యుత్‌ను లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేముల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి గాజుల రాజేష్ కన్నా, కోశాధికారి ఏముల దేవేందర్ రెడ్డి, అలగుల సత్తయ్య, పచ్చిక లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయభేరి సభను జయప్రదం చేయండి

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాహెబ్‌హుస్సేన్



వీణవంక–సెప్టెంబర్ 15(మనం న్యూస్): ఈ నెల 17న హైదరాబాద్ తక్కుగూడలోని రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో నిర్వహించే సోనియా గాంధీ విజయభేరి సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ సాహెబ్‌హుస్సేన్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియాగాంధీ ఐదు హామీలను బహిరంగసభలో ప్రకటించనున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, రాబోయే ఎన్నికల్లో బల్మూరి వెంకట్‌ను గెలిపించుకుంటామని నాయకులు, కార్యకర్తలు ముక్తకంఠంతో అన్నారని, ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు. ఈ ప్రాంతం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు భగవాన్‌రెడ్డి, జిల్లా మత్స్యశాఖ చైర్మన్ మల్లేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కోసం

# నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమా..?

### – కెటిఆర్ పర్యటనతో టెట్ అభ్యర్థుల ఇక్కట్లు

### : ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్



సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 15 (మనం న్యూస్)ః రాజన్న సిరిసిల్ల జిల్లాలో మెడికల్ కళాశాల ప్రారంభించిన అనంతరం కృతజ్ఞత సభ నిర్వహించి, టెట్ రాస్తున్న అభ్యర్థులను ఇబ్బందులకు గురి చేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ వ్యాఖ్యానించారు. టెట్ పరీక్ష ఉండడం వల్ల వందలాది మంది అభ్యర్థులు ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో మెడికల్ కళాశాలను మంజూరు చేసి ప్రారంభించడాన్ని ఎస్ఎఫ్ఐ స్వాగతిస్తుందని, కానీ ఆ పేరుతో రాజకీయ లబ్ది పొందడం కోసం జిల్లాలో టెట్ పరీక్ష రాస్తున్న అభ్యర్థులకు భారీ ట్రాఫిక్ జామ్ తో పరీక్ష సెంటర్ల దగ్గర ఇబ్బందులు పడేలా చేయడం సరికాదని అన్నారు. రాష్ట్రంలోఎంతోమంది నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారని వారి కోసం జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు 20 వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టు ఖాళీగా ఉంటే 5వేల పోస్టుల భర్తీ కోసమే నోటిఫికేషన్ వేశారన్నారు. విటి అర్హత కోసం టెట్ పరీక్ష రాస్తున్న సమయంలో పర్యటనలు పెట్టి అభ్యర్థులను ఇబ్బందులకు గురి చేయడం బిఆర్ఎస్‌కు నిరుద్యోగులపై ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ పోస్టుల పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనీల్ కుమార్, ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్, కళ్యాణ్, మనోజ్, రామ్ చరణ్, సాయి చరణ్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

### సెప్టెంబర్ 20నుంచి 23వరకు ఐటిఐలో

# స్పాట్ అడ్మిషన్

### పెద్దపల్లి ఐటిఐ ప్రిన్సిపాల్ నరసింహాచారి




పెద్దపల్లి,సెప్టెంబర్15(మనంప్రతినిధి)ఐ.టి.ఐలో ఖాళీగా ఉన్న సీట్లను కేటాయించేందుకు సెప్టెంబర్ 20నుంచి23 వరకు స్పాట్ అడ్మిషన్లను నిర్వహించడం జరుగుతుందని ఐటిఐ ప్రిన్సిపాల్ ఏ.నరసింహాచారి శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణా సంస్థలలో 2023–24 విద్యా సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్లను, కొత్తగా అప్లై చేసుకునేవారు, అప్లై చేసుకుని సీటు కేటాయించ బడనీ అభ్యర్థుల కొరకు వాక్–ఇన్ (స్పాట్) అడ్మిషన్లు ప్రారంభించామని, అసక్తి గల అభ్యర్థులు ఈనెల 20వ తేది ఉదయం 11గంటలలోగా వెబ్ సైట్లో వివరాలను నమోదు చేసుకోవాలని, ఇప్పటికే 1,2,3విడతలలో నమోదు చేసుకున్న వారు మళ్లీ నమోదు చేయాల్సిన అవసరం లేదని తెలిపారు. ఐటిఐలో నమోదు చేసుకున్న అభ్యర్థులు ఇదివరకు నమోదు చేసుకుని సీటు కేటాయించబడని అభ్యర్థులు తప్పనిసరిగా అప్లికేషన్ ప్రింటెడ్ కాపీ అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్‌లతోఆప్షన్ ఎంచుకున్న ఐటిఐకి వాక్–ఇన్ (స్పాట్) అడ్మిషన్ కొరకు ఈనెల 20న ఉదయం 11గంటల లోపు హాజరు కాగలరని తెలిపారు. ఈఅవకాశాన్ని అభ్యర్థులకు ఈవాక్–ఇన్ (స్పాట్) అడ్మిషన్స్ నందు అవకాశం లేదని, ఈఅవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ కన్వీనర్/ప్రిన్సిపాల్ నర్సింహాచారి ఆప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే ఓదేలు

### పది రోజుల ఉత్కంఠకు తెర



మందమర్రి, సెప్టెంబర్ 15 (మనం న్యూస్): సీనియర్ నాయకులు, చెన్నూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు పది రోజుల ఉత్కంఠకు తెరదించి, శుక్రవారం కాంగ్రెస్ గూటికి చేరారు. శుక్రవారం హైద్రాబాద్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి ఠాక్రే, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షములో ఓదెలు అతని సతీమణి భాగ్యలక్ష్మి హస్తం తీర్థం పుచ్చుకోవడం విశేషం.గత పది రోజుల నుంచి మాజీ ఎమ్మెల్యే ఓదెలు బిఆర్ఎస్ ను వీడుతున్నారని నియోజకవర్గంలో పుకార్లు రావడం జరిగింది.కొద్ది రోజుల పాటు బీజేపీలో చేరుతున్నారని గుసగుసలు జరిగాయి.బీజేపీ లో టికెట్ మాట ఇవ్వలేమని, పార్టీలోకి వస్తే తీసుకుంటామని బీజేపీ పెద్దలు ఖరాకండిగా చెప్పడం జరిగింది.దింతో ఓదెలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ద్వారా మంతనాలు జరిపినట్టు తెలిసింది. తెలంగాణా ఉద్యమకాలం నుంచి నాటి టిఆర్ఎస్‌లో ఉంటూ కెసిఆర్‌కు చాలా దగ్గర గా ఉండేవాడు. 2018 ఎన్నికల్లో స్థానికుడైనా తనకు కాకుండా అప్పటి పెద్దపల్లి మాజీ ఎంపి బాల్క సుమన్ కు పార్టీ తరపున చెన్నూరు టికెట్ కేటాయించడంతో ఖంగు తిన్నారు. దీంతో ఆయనతోపాటు ఆయన సతీమణి జడ్పీ చైర్ పర్సన్ భాగ్యలక్ష్మిలు ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కానీ అనతి కాలంలోనే అణచివేతకు గురై మళ్ళీ టిఆర్ఎస్ గూటికే చేరి వారు ఇరువురు పార్టీలో కొనసాగుతున్నారు. కానీ సిట్టింగ్ లకే తిరిగి టికెట్లు ఇచ్చి బాల్క సుమన్ ను రంగంలోకి దింపనున్నట్లు ప్రకటించడంతో రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పతనమే లక్ష్యంగా నిలిచేందుకు సిద్ధమయ్యారు. రాజకీయ వేదిక గా తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు.

## గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థీనులకు..నగదు బహుమతి



సుల్తానాబాద్,సెప్టెంబర్15(మనం ప్రతినిధి)గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థీనీలకు శుక్రవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నగదు బహుమతి అందుకున్నారు. జిల్లా కలెక్టరేట్ ఆవరణలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బ్యాంకింగ్ రంగం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం పబ్లిక్ సెక్టార్ బ్యాంక్ వారు ఫైనాన్సియల్ లిటరసీ, అనే అంశంపై హైస్కూల్ విద్యార్థీనీ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో ద్వితీయ బహుమతి గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థీనీలు దాసరి శరణ్య, ఆవుల సహస్రలకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ చేతుల మీదుగా రూ.2వేలు డిడి రూపంలో ఇద్దరికి రూ.4వేలు అందజేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థీనీలకు గైడ్ మల్లెత్తుల కుమారస్వామి, (పిజీటి కామర్స్) పాల్గొన్నారు. ఈసందర్బంగా మోడల్ స్కూల్, జూనియర్ కలెజీ ప్రిన్సిపాల్ అరువ రఘునాథ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఆర్థిక అంశాలపై అవగాహన మరియు ఆర్థిక క్రమశిక్షణ పెంపొందించుకొనుటకు ఈకార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. విజేతలను అభినందించారు.